BOOK POST- PRINTED MATTER Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in


Head Office : D.No. 3-178, 5th Lane, ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 19 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 జూన్ 1-15 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ **యెహోవా మన శాసనకర్త**

ప్రియమైన దేవునివారలారా ! సర్వసృష్టికి అధిపతి దేవుడని నమ్ముటకు ఆస్తికులకు (దేవుని నమ్మినవారు) ఎటువంటి ఆక్షేపణ ఉండదు. దేవుడే సర్వలోకాలను పాలించువాడని , ఆయన చిత్తమును సృష్టినందున్నవన్నియు నెరవేర్చు చున్నవని సృష్టిని గూర్చి ఆలోచిస్తే తెలుస్తుంది. చరాచర సృష్టిఅంతయు ఒక క్రమబద్ధంగా చలించుట ఆలోచించు వారికి బహు ఆశ్చర్యకరమైన సంగతి. వాటిని అంత క్రమంగా నడుపే దేవుని శాసనాలెంత ఆశ్చర్యకరమైనవో, ఆయన ఎంతటి ఆశ్చర్యకరుడో సామాన్యుల ఊహకు అందని విషయం. సూర్య, చంద్ర, నక్షత్ర, గ్రహాలలో కొన్ని భూమికంటే అనేక రెట్లు పెద్దవి. అంతటి ఘనమైన వాటిని ఒక క్రమప్రకారం త్రిప్పు దేవుని కట్టడ (శాసనం ) మరెంతటి గొప్పదో గదా ! దేవుని గురించి ఆలోచించు నపుడు పై విషయాలను గురించి అందరూ జీవితంలో ఒకసారైనా ఆలోచించాలి. అలా ఆలోచించువారు మాత్రమే దేవుని యొుక్క సర్వోన్నతత్త్వం, ఆయన శాసనాలు గ్రహించగలరు. మాములుగా అవసరాలు తీర్చుకొనుటకు దేవుని తలంచువారు ఆయనను అర్థం చేసుకొనుట బహు కష్టం. కాబట్టి దేవుని గూర్చియు ఆయన శాసనాలను గూర్చియు ఆలోచించువారు ఆయన మహిమాన్విత శక్తిని ఎరుగుటకు బైబిలును ధ్యానించుట కంటే సులువైన మార్గం మరొకటి లేదని అది దేవుని గ్రంథమని క్రైస్తవుల అభిప్రాయం. శాసనకరమైన దేవుని తత్వం తెలుసు కొనుటకు బైబిలునందున్న అనేక వచనాలను ధ్యానించాలి. మనం దేవున్ని ఎరుగుతూ ఆయన శాసనాలను గ్రహిస్తూ ముందుకు సాగుదాం.

ముందుగా మానవ నివాస యోగ్యమైన భూగోళమును గూర్చి దేవుని గ్రంథములో వున్నది చదవండి.

★ **భూమిని ఆయన నరులకిచ్చి యున్నాడు.**

పై దేవుని వాక్యం చదువు వారికి సామాన్యంగానే కనిపిస్తుంది. దాన్ని ధ్యానిస్తే మనందరకు నివాసయోగ్యంగా ఆయన భూమిని ఇచ్చినట్లు అర్థమౌతుంది. నేటి శాస్త్రవేత్తలు విశ్వంలో గల అనేక గ్రహాలలో మనవంటి వారున్నారేమోనని వెతుకుతున్నారు. దానికోసం కోట్లాది రూపాయల వ్యయంతో తయారుచేయబడిన రాకెట్లను, టెలిస్కోపులను వినియోగిస్తున్నారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎంత పెరిగిననూ, విశ్వంలో ఇంతవరకు భూమిపై వున్నటువంటి జీవజాలాన్ని కనుగొనలేకపోయారు. అంటే ఇప్పటివరకు విశ్వంలో మనవంటి జీవజాలాలు లేనట్లుగానే పరోక్షంగా

2లో...

## చల్లబడిన రాష్ట్రం! దేవునికి స్తోత్రం!!

★ యేసు కన్నులు పైకెత్తి - తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును

ప్రభువైన యేసు చేసిన ప్రార్థన మనకు మాదిరి. మన యెడలను నిజం చేస్తున్న దేవునికి స్తోత్రం.

గత సంచికలో 'మండుతున్న ఎండలు' వార్తలో క్రైస్తవనాడు విజ్ఞాపనలు విని తన దీవెనకరమగు వర్షాన్ని దయచేసిన దేవునికి సోత్రం. క్రైస్తవనాడు వార్తను బట్టి అనేకమంది ప్రార్థించామని తెలిపారు. వారందరకి వందనములు. ఇది దేవుడు మనకిచ్చిన విజయం. ఇటువంటి వెన్నిటినో క్రైస్తవనాడు ప్రచురించింది. వాటన్నిటికి దేవుని యొద్దనుండి సమాధానం వచ్చింది. అవి నెరవేరుటే ఆయనిచ్చు సమాధానం. ప్రియపాఠకులారా! మన రాష్ట్రం మరియు పాలకులను గురించి అవసరమైనప్పుడల్లా ఈలాగుననే ప్రార్థిద్దాం. వాటిని సఫలం చేయుట దేవునికి తగును.'దేవునికి స్తోత్రము' -క్రైస్తవనాడు

★ నన్ను బలపరచువాని బట్టియే నేను (మనం) సమస్తమును చేయగలను(ము)

## నివాస ధృవీకరణ ఇకపై సులువు!

❑ **పోస్టాఫీసుల ద్వారా కార్డుల జారీ**
❑ **అద్దె ఇండ్లలో ఉన్నవారికి ఉపయోగకరం**


సొంతిల్లు ఉన్న వారికి నివాస ధృవీకరణ కష్టం కాదు.అద్దెఇండ్లలో ఉన్న వారికి కష్టమే. చాలామంది ఉద్యోగరీత్యా, వ్యాపారరీత్యా ఇల్లులు మారుతుంటారు. అద్దెకున్నవారు ఇల్లు మారినప్పుడల్లా నివాస ధృవీకరణకు పడరాని పాట్లు పడుతుంటారు. నివాస ధృవీకరణ ప్రతీ దానికి అవసరమే. ఆ ధృవీకరణ కోసం గల ఇబ్బందులను రాష్ట్ర తంతితపాలా శాఖ ఇకపై తీర్చనుంది. పోస్టాఫీసులో అప్లికేషన్ ఇస్తారు. దాన్ని నింపి ఇచ్చిన తరువాత ఆ ప్రాంత పోస్ట్‌మెన్ వచ్చి నిర్ధారించి పై అధికారులకు తెలుపుతారు. దాన్ని బట్టి ఆ ఇంట్లో ఉన్నవారికి పోస్టల్ డిపార్టిమెంట్ కార్డు జారీ చేస్తుంది. ఇది ఒక సంవత్సరంపాటు నివాస ధృవీకరణకు ఉపకరిస్తుందని పోస్టల్ శాఖ తెలిపింది. అందుకు అవసరమైన ఏర్పాట్లు జరుగుతున్నట్లు తెలుస్తుంది.

*లోకోక్తులు* : ❁ *రాజ్యం వెలుపల నివసించేవారు జంతువులన్నా లేదా భగవంతుడన్నా అయ్యుండాలి : అరిస్టాటిల్*
❁ *సామ్యవాదాన్ని అంగీకరించిన వ్యక్తి లక్ష్యసాధనలో మరణాన్ని కూడా సంతోషంగా స్వీకరిస్తాడు : సి.ఎల్.వేపర్*




క్రైస్తవనాడును 5వ సంవత్సరంలో ప్రవేశింప జేస్తున్న దేవునికి స్తోత్రం. ప్రత్యేక సంచిక వెలువడనుంది. అవకాశ మున్నవారు మీ ఆర్టికల్స్ గ్రీటింగ్స్, అభిప్రాయాలను పంపగలరు. -ఎడిటర్.

## అధిష్టానం అండతో బలపడుతున్న... రోశయ్య!



పాలనాధికారం సంక్రమించిన నాటి నుండి ఎన్నో అవాంతరాలు! ఆఖరుకి పక్రృతి విలయం కూడా తోడైంది. అయినా మొక్కవోని ధైర్యంతోపాటు అపార అనుభవం ముఖ్యమంత్రిగా రోశయ్యకు వరాలయ్యాయి. దానికి తోడు కేంద్రం సంపూర్ణ మద్దతు ఉండనే ఉంది. అందువల్లే ఇకపై రోశయ్య తనదైన ముద్ర పాలనలో చూపెడతారన్న ఆశాభావం కాంగ్రెస్‌లో చాలా వర్గాల్లో నెలకొంది. అందుకు తగ్గట్టుగానే ఆయన పాలనలోను, విబేధించిన వారిపైనా తన పట్టు బిగిస్తున్నట్లు స్పష్టంగా కన్పడుతుందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. మంత్రులు కూడా ఇప్పుడు రోశయ్యకు పూర్తిగానే తమ మద్దతు తెల్పుతున్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి తేట తెల్లమవుతుంది. ఏదేమైనా రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి. సక్రమంగా పాలన సాగాలి. అందుకు వీలున్నంతమట్టుకు అందరూ సహకరించాలి. ఈ రాష్ట్రం మనది. రాష్ట్రాభివృద్ధి మనందరిని అభివృద్ధి వైపు నడుపుతుంది. క్రైస్తవులందరు తమ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో ఈ విషయం గుర్తుచేసుకోవాలని క్రైస్తవనాడు కోరుతుంది.


## ఆర్.టి.సి.లో ఉద్యోగాలు



మనుపెన్నడూ లేని విధంగా ఆర్‌టిసిలో కొలువులకు రాష్ట్ర ప్రభుత్వం తెరతీసింది. ఒకే సారి ఇన్ని కొలువులను ప్రకటించి రోశయ్య ప్రభుత్వం ప్రజలను ఆశ్చర్యంలో పడేసిందంటున్నారు. దీన్నో ఆయుధంగా కాంగ్రెస్ నాయకులు వాడుకొంటే ప్రతి పక్షాలు ఢీలా పడుట ఖాయమంటున్నారు విశ్లేషకులు. చూడాలి మరి, రాబోవు రోజుల్లో ముఖ్యమంత్రి రోశయ్య ప్రజలకు ఇంకెంత భరోసా కల్గించనున్నారో!

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము

(మొదటి పేజీ తరువాయి....)




అంగీకరించవలసి వస్తుంది. గ్రహాలను పరీక్షించు అవకాశం మనుష్యులకు లేకపోతే గ్రహాలలో మనుష్యులు లేరను సంగతి నమ్ముటెట్లు? అందువలన దేవుడే మనుష్యులకు విశ్వాన్ని పరిశోధించు జ్ఞానం దయచేస్తున్నాడని నమ్మవచ్చును. ఎందుకంటే పరిశోధించి తెలుసుకొన్నప్పుడే కదా మనుష్యులు తన గ్రంథాన్ని నమ్ముటకు అవకాశం మరెక్కువని భవిష్యత్తు ఎరిగిన దేవుడాయన. ఇంతటి తెలివితేటలు మానవులకే ఎందుకని మానమాలోచిస్తే మనం ఆయన స్వరూపాలం. ఆయన పోలికని బైబిలు తెలియజేస్తుంది. ఆయన స్వతంత్రుడైనట్లుగానే ఆయన పిల్లలమైన మనలను కూడా ఆయన స్వతంత్రులుగానే చేసినట్లును బైబిలు చెప్తుంది. బైబిలును బట్టి భూమిపై నరులున్నారని మరే గ్రహంలోనూ ఉండబోరని క్రైస్తవులు సంపూర్ణంగా నమ్ముటకు, నమ్మి అనేకులకు ప్రకటించుటకు ఆధారమేర్పడింది. విశ్వంలో భూమిపై మాత్రమే నివాసయోగ్యానికి తగినంత నీరున్నదని , ఆ నీటివలనే వృక్ష, జీవజాతులు మనుగడ సాగిస్తున్నాయని తెలుసుకుంటున్నాం. భూగోళం దేవుని చిత్తాన్ని (ఉద్దేశ్యాన్ని ) చక్కగా మానవుల పట్ల నెరవేరుస్తూ తగిన ఆహారాన్ని, ఇతర అనేక అవసరాలను తీర్చవాటిని అందిస్తున్నదని తెలియనివారెవరు?

★ **ఎట్లనగా భూమి తనమీద తరచుగా కురియు వర్షమును త్రాగి యెవరి కొరకు (మనకొరకే ) వ్యవసాయము చేయబడునో వారికనుకూలమైన పైరులను ఫలించుచు దేవుని ఆశీర్వచనము పొందును.**

ప్రియులారా ! పై దేవుని వాక్యం బైబిలునందు ఎప్పటిది? ఓ సారి ఆలోచించండి. సుమారు క్రీ.శ. మొదటి శతాబ్దంలో వ్రాయబడిందని బైబిలు పండితుల అంచనా. అప్పటి మానవులకు ఇప్పుడు మనకున్నంత శాస్త్ర సాంకేతిక అభివృద్ధి లేదు. అయినా భూమి వర్షాన్ని పీల్చుకుని సస్యశ్యామలమై మనకొరకు ఫలిస్తుందని వ్రాయబడింది. వ్రాసినవాడు పౌలైనా వ్రాయించినవారు దేవుడే సుమా ! ఎందుకనగా దేవునికి మాత్రమే పై విషయం తెలుసు గనుక ! పౌలు కంటే ముందున్న ప్రవక్తల ద్వారా దేవుడు వ్రాయించిన మరొక వచనం బైబిలు నుండి చూడండి.

★ **ఆయన ఆజ్ఞ ఇయ్యగా జలరాసుల ఆకాశమండలములో పుట్టును, భూమ్యంత భాగములలో నుండి ఆయన ఆవిరి ఎక్కజేయును, వర్షము కలుగునట్లుగా ఆయన మెరుపులు పుట్టించును, తన ధనాగారములలో నుండి గాలిని రావించును.**

పై మాట క్రీ.పూ. సుమారు 800 సంవత్సరాల క్రితందని అంచనా. ఆలోచిస్తే మన కన్నులకు ఆశ్చర్యం కలగాలి. అప్పటి దినాలలో అంత ఖచ్చితంగా వర్షం కురియుటకు కారణం వ్రాయబడింది. అప్పటి మనుష్యులకు అది అందని జ్ఞానం. నేటి దినాలలో వున్న మనకైతే ఆ సంగతి శాస్త్రజ్ఞుల వల్ల తెలియజేయబడి పాఠ్యాంశాలుగా నేర్చుకున్నాం. కోట్లాది రూపాయలు ఖర్చు చేసి శాస్త్రవేత్త కనుగొన్న విషయాన్ని మనం వెంటనే ఎటువంటి సందేహం వ్యక్తపరచక నమ్ముతాం. దేవుని గ్రంథంలో ఇటువంటివనేక విషయాలు చదివి, గ్రహించి, ధ్యానిస్తే మనకంటే ఆధ్యాత్మిక విజ్ఞులెవరుంటారు? ఆలోచించండి. దేవుని శాసనాన్ని సృష్టి ఎంత చక్కగా నెరవేరుస్తుందో, దానిని బట్టి దేవుని ఆశీర్వాదం ఎంతగా పొందుతుందో లేఖనాలలో గల కొన్నింటిని చూశారు. అనేకులు దేవుని ఆశీర్వాదాలు పొందకపోవుటకు కారణం ఏంటని ఎప్పుడైనా ఆలోచిస్తున్నారా ? లేక దేవునిపై నిందలేస్తున్నారా ? ఆలోచించి సరిచేసుకోవల్సిన అవుసరత అందరికి ఎంతైనా ఉంది. మనలో కూడా అనేకులు దైవాశీర్వాదాలు పొందకపోవుటకు కారణం దేవుని దేవునిగా మహిమపరచకపోవుటయేనన్నది ఎరగాలి. సర్వసృష్టి ఆయన శాసనాన్ని పాటిస్తుంది. ఆయన రూపంలో చేయబడి స్వతంత్రులైన మనుషులు ఆయన శాసనాన్ని ధిక్కరించుటయే శ్రమలకు కారణం అని ఎంత వేగంగా గుర్తిస్తే అంత మంచిదని ఆధ్యాత్మిక వాదుల భావన. సర్వ సృష్టి ఆయన శాసనాన్ని సక్రమంగా పాటిస్తున్నట్లు బైబిలునందు అనేక సంగతులు వ్రాయబడ్డాయి. వాటిన్నింటిని అర్థం చేసుకొనునట్లు మానవులకు తగిన జ్ఞానం , బుద్ధి, వివేకం అనుగ్రహించుటకు ప్రభువైన యేసుక్రీస్తు దేవునికి మనకు మధ్యవర్తిగా ఈ లోకానికి వచ్చారు. ఆయనలా వచ్చినట్లు క్రైస్తవులు తలంచుటకు కారణం యేసుక్రీస్తును గురించి బైబిలునందున్న వచనాలే సాక్ష్యాలు.

★ **మనము సత్యవంతుడైన వానిని** (తండ్రియైన దేవునిని) **ఎరుగవలెనని దేవుని కుమారుడు** (ప్రభువైన యేసుక్రీస్తు) **వచ్చి మనకు వివేకమును గ్రహించి యున్నాడని యెరుగుదుము**

యేసుక్రీస్తే దేవుని వాక్యమని, ఆ వాక్యమే శరీరధారియై మన మధ్య నివసించెనని చెప్పిన బైబిలునందున్న వాక్యాలు మనకు తెలుసు.

నీ (దేవుని) వాక్యము (యేసుక్రీస్తు ) వెల్లడి అగుట తోడనే వెలుగు కలుగును అని బైబిలు సాక్ష్యమిస్తుంది. బైబిలు ప్రపంచానికి వెల్లడి అయిన సంవత్సరాల తరువాతనే మానవులు విశ్వానికి, లోకానికి సంబంధించిన అనేక అత్యద్భుత అవిష్కరణలు చేసారు. శాస్త్ర సాంకేతక పరంగా అనేక విషయాలను లోకానికి తెలిపారని చరిత్రను చూస్తే సులువుగా తెలుస్తుంది. మనకోసం మనమున్న భూమిని గురించి దేవుని శాసనంలో కొన్నింటినే ఇంతవరకు మనం ధ్యానించాం. ఆ 'శాసనకర్త' శాసనాలనెన్నింటినో చదివి, ధ్యానించే భాగ్యం మనకు కలిగింది. అది దేవుని కృప మాత్రమే! మనందరి ఆధ్యాత్మిక మేలుల కోసం.. బైబిలునందున్న సర్వోన్నతుని శాసనాలను అందరికి తేటపరచుటకు మాకు తగిన జ్ఞానం , శక్తి కొరకు ప్రార్థిస్తారు కదూ! రాబోయే సంచికల్లో మరెన్నో దేవుని మర్మాలను పరిశోధిస్తూ తెలుసుకుందాం. **(ఈ శీర్షిక కొద్దిపాటి మార్పులతో పాఠకుల కోరిక మేరకు మరోసారి ఇవ్వబడింది.)**

## క్రైస్తవ- ముస్లిమ్ అవగాహన సభలో

# అనుకున్నది సాధించలేకపోయిన గుండా బత్తిని?!



***జూన్ 9 ఆరిలోవ :*** స్థానిక స్కూల్ గ్రౌండ్‌లో క్రైస్తవ- ముస్లిమ్‌ల మధ్య అవగాహన కలిగించేందుకు సభను ఏర్పాటు చేసారు విశాఖ పాస్టర్ గుండాబత్తిని దేవదానం. సభకు పోలీస్ పర్మిషన్ నుండి అన్నిటా నిర్వాహకులు అనేక శ్రమలను పడ్డారు. సభ ప్రారంభ ప్రసంగంలో పాస్టర్ గుండాబత్తిని మాట్లాడుతూ.... 'యేసుక్రీస్తు సామాన్యమనవుడా? లేక దేవునితో సమానుడా? అన్న అంశానికి సంబంధించి ఖురాన్ నుండి కొన్ని అంశాలను ఎత్తి చూపారు. ఖురాన్‌లో యేసుక్రీస్తుని గురించి వ్రాయబడిన ఉన్నత సంగతులను తెలిపారు. అంతకుమందే ప్రసంగం మొదలు పెడ్తూనే ఆయన మాట్లాడిన కొన్ని మాటలను అనేక మంది క్రైస్తవులు జీర్ణించుకోలేకపోయారు. అవేంటో మీరూ చదవండి... ఈయన ఆదివారపు ఆరాధన ముగుస్తుండగా అబ్దుల్ సత్తార్ అనే ముస్లిం వచ్చేవారట. ఆయన బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు వేస్తూ ఈయన్ని ఇరుకున పెట్టేవారట. వాటికి సమాధానాలు చెప్పలేక ఈయన సతమతమై పోతుండే వారట. ఆ విధంగా కొన్నాళ్లకు ఆదివారం ఆరాధన ముగుస్తుందంటే చాలు ఈయనకు భయం వేసేదట. ఎందుకంటే అబ్దుల్ సత్తార్ వస్తాడని. ఈ విషయమై కొందరు క్రైస్తవులు దేవుడు మనకు పిరికితనం గల ఆత్మను ఇవ్వలేదుకదా, మరి ఈయనేంటి ఆయనొస్తాడేమోనని భయపడేవాడినని పబ్లిగ్గా చెప్పుకొంటున్నారు! అని చర్చించుకున్నారు. గుండాబత్తిని తర్వాత మాటల్లో... అబ్దుల్ సత్తార్ వల్లే నేను ఖురాన్,బైబిలు మరింత తెలుసుకొనేందుకు చదివేవాడను, ప్రార్థనచేసేవాడనని చెప్పారు. ఆ వరవడిలో యేసు నాకు కన్పడి 'యురీడ్ ఖురాన్' అని చెప్పారట. అటువంటి కారణాల వల్లే అబ్దుల్ సత్తార్ నాకు గురువు అని చెప్పారు. అదే సమయంలో సభాస్థలికి వస్తున్న పాస్టర్ గుండాబత్తిని అల్లుడికి యాక్సిడెంట్ అయింది. హాస్పిటల్లో జాయిన్ అయ్యారు. ఈ విషయమై నాకు ముందే దర్శనమొచ్చిందని ఈ సభ జరిగిన మరుసటి రోజునుండి ఆయన కొందరితో చెప్పినట్లు తెలుస్తోంది. యాక్సిడెంట్ విషయంలో క్రైస్తవులు కొందరు వేరే విధంగా స్పందించారు. యేసు ఎవరినీ గురువు అనవద్దంటే ఈయనెమో అబ్దుల్ సత్తార్ నాకు గురువు, యేసు కూడా ముస్లిమే. ఖురాన్ నిజమైంది, గొప్పది, అందరూ చదవండి మొదలగు దైవవ్యతిరేక మాటలను పలుకుట వల్లే దైవోగ్రతను వెంటనే చవిచూసారని వారు ఆ సమయంలో చర్చించుకొన్నారు. ఇది పాస్టర్ గుండాబత్తినికి, ఆయన శిష్యులకు దేవుడు చూపిన చిన్న సూచన మాత్రమేనని, ఇప్పటికే ఆయనకు ఇటువంటివి అనేక సూచనలు దేవుడు చూపే ఉంటారని కూడా చర్చించుకున్నారు. ఇకపైనైనా మారకపోతే ఆయన, ఆయన సంబంధీకులు ఇంకా శ్రమల పాలు అవచ్చొని అందువల్ల జాగ్రత్త పడాలని హితవు పలికారు. ముస్లిం వక్త బైబిల్లో కొన్ని సందేహాలను లేవనెత్తి క్రైస్తవుల్లో నాడు చాలామందికి యేసుపై అనుమానం వచ్చేట్లు చేయగలిగారు. ఆ సందేహాలు క్రైస్తవులను, పాల్గొన్న కొందరు క్రైస్తవేతరులను యేసుపై అవిశ్వాసానికి గురిచేసాయన్న సంగతి సభా ప్రాంగణంలో ప్రస్ఫుటంగా కన్పించిందని పాల్గొన్న క్రైస్తవనాయకులు కొందరు బాధపడ్డారు. ఇటువంటి సభలు ముస్లింలకు మార్పును తెస్తాయో లేదో గాని అనేకమంది క్రైస్తవులు తమ విశ్వాసంలో దిగజారేందుకు అవకాశముందని చర్చించుకొన్నారు. ఎందుకంటే ముస్లింల కొచ్చే సందేహాలు అందరినీ కలవరపర్చాయి. వాటికి జవాబు తెలియక పోవుటచే ఎందరో ఆయా సందేహాలను నిజమని నమ్మాల్సివస్తుందన్నారు. అవును మరి! బైబిలు చదివి గ్రహించి చెప్పు పాస్టర్లు కొంత శాతమైతే... ఎదో ఒకటి బోధిస్తూ, వారివి, వీరివి పుస్తకాలు, సిడీల్లో ప్రసంగాలు కాపీ కొడుతూ బోధించేవారే ఎక్కువ శాతం. ఆ ఎక్కువ శాతంలో వీరు లేనట్లు కన్పడేందుకు చాలా మంది కాపర్లు అవస్థలు పడుతుంటారు. అందుకు అనుగుణంగా మాట్లాడుతూ గొప్పలు పోతుంటారు. ఎవరి పుస్తకాలైనా, బోధలైనా చెప్పుట తప్పని క్రైస్తవనాడు ఉద్దేశ్యం కాదు. అవి లేఖనానుకూలంగా ఉన్నవా లేదాయన్నది బైబిలును బట్టి సరిచూడాలి. లేఖనానుకూలంగా ఉంటే వాధించొచ్చు. వ్యతిరేకంగా అన్పిస్తే వారిని అడిగి తెల్సుకోవాలి. తప్పులుంటే వారింతటివారైనా ఖండించాలి. వారి బోధలు మార్చుకోమని చెప్పగలగాలి. ఇది బైబిలు తెలిపే సత్యం. అందరూ ఎరుగుట అవశ్యం. ఈ సభలో జరిగిన మరిన్ని సంఘటనలపై వివరాలకై పాస్టర్ గుండాబత్తినిని, ఆయన శిష్యుల్ని క్రైస్తవనాడు సంప్రదించింది. కాని వారు సమయం కేటాయించలేకపోయారు. తర్వాతైనా వారి అభిప్రాయాలు తెలిపితే ప్రచురించగలం. స్థానిక పాస్టర్ మరియు గుండాబత్తిని దేవదానం శిష్యుడైన జె. స్టీవెన్ సభను ఆద్యంతం వారి క్రమంలో నడిపారు. ముస్లిం సోదరులతో ముందుగా చేసుకొన్న ఒప్పందం ప్రకారమే సభాక్రమాన్ని పాటించారని వారు చెప్పుకొచ్చారు.

....ప్రజలమాట

### అవునా? కాదా?

విదేశీయుల సొమ్ములతో సేవ చేయు వారు తామున్న ప్రాంతంలోని వారికి క్రీస్తునిబట్టి ఆయా పరిచర్యలు చేస్తున్నామన్న సంగతి తెలియపర్చకపోయినా పర్వాలేదట.. అసలు వీళ్లెలా ఉంటారో కూడా వారికి తెలియదట! తామున్న ప్రాంతంలో వీరికి గౌరవం, గుర్తింపు లేకున్నా పర్వాలేదు. వీరి సేవలు డబ్బిచ్చే దొరలకు మాత్రం తలిస్తే చాలట. విదేశీయుల డబ్బులతో సేవచేయువారలారా! ఇది చదివితే.... కాస్త ఆలోచించండి! మీ ప్రాంతీయులకు, ఇతరులకు సందేహాలు రానీయకండి!

యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

SAHITHI CERAMICS



ALL WALL & FLOOR TILES

SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16

Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15

క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు

వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
| --- | --- | --- | --- |
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
| --- | --- | --- | --- |
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116

Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

Sahithi Jewellers

BODWIN COMPLEX, SHOP NO. : 6

D.NO. : 25-8-270, NEAR READING ROOM,

VISAKHAPATNAM -530 001

Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 4 సంచిక : 19 1-15 జూన్ , 2010

☆ ☆ ☆

# వ్యాపారం?!

విదేశీ క్రైస్తవ ధనవంతులు ఇస్తున్న సొమ్ముతో సేవను వ్యాపారంగా అనేకులు మార్చేస్తున్నారు. ఒకే ఊరు. అదీ చాలా చిన్నది. అందులో ఐదారు చర్చిలు కట్టేస్తారు. ఒక్కొక్కరిది ఒక్కో సంస్థ. ఎందులో విశ్వాసులుంటారో మరెందులో ఉండరో తర్వాత ఎవరికీ పట్టదు. ఆ అవసరం ఎవరికీ ఉండదు. ఊరిలో విశ్వాసుల సంఖ్య ఎన్నాళ్లైనా పెరగదు. ఆ సంఖ్య అలాగే ఫిక్సయి ఉంటుంది. కొందరైతే ఆ చర్చిల స్థలాలు తమ పేరున రిజిస్ట్రేషన్ చేస్తేనే చర్చిని కడతామంటూ మెలిక పెడతుంటారు. వీరో రకం దౌర్భాగ్యులు! ఎన్నని కడతారు? ఎన్ని స్థలాలని వీరి పేరున పెట్టుకుంటారు? అసలు లోకంలో వీరెన్నాళ్లుంటారు? ఆలోచించాలి. ఇదేనా క్రీస్తు చేయమన్నది. ఊరికో ఐదారు చర్చిలు కట్టడానికి అవేమైనా కిరాణాకొట్లా లేక కిళ్లీ బడ్డీలా అని నవ్వులాటగా మాట్లాడుకొనే వారు ఉన్నారు. అసలు ఎందుకోసం అన్ని చర్చిలు కట్టాలి? అన్ని చర్చిల్లోను యేసును గురించే చెపితే అన్ని అవసరమా? క్రైస్తవేతరులైతే రకరకాల పేర్లతో పూజిస్తారు కాబట్టి ఆయా పేర్లను బట్టి కడతారు. వాటి లెక్క మనకు అప్రస్తుతం. ఒకే దేవునిని పూజించే క్రైస్తవుల్లో ఇన్ని విభేదాలు ఊరిలో వారికి కన్పడితే వారు యేసుని ఎప్పటికి నమ్ముతారు? ఆలోచించాలి. ఒకిరిపై ఒకరు దుమ్మెత్తి పోసుకొంటూ ఆయా చర్చిల కాపర్లు తిరుగుతుంటే యేసంటే అభిమానం, ప్రేమ ఉన్నా, వీరి ప్రవర్తనను బట్టి యేసుక్రీస్తుని నమ్మలేక దూరమవుతున్న వారెందరో. ఇది చాలా బాధాకరమైన విషయం. మార్పు ముందు చర్చిలు కట్టే మిషనరీల్లోనే రావాలి. విదేశీ సొమ్ములకై వెంపర్లాట తగ్గించాలి. విదేశీ, స్వదేశీయుల సొమ్ముదండుకొంటూ చర్చిలు కడతాం అంటూ బయల్దేరిన వారు ఎందరో సేవకులను తమ ధనబలంతో భ్రష్టుపట్టించారు. తద్వారా శాపాలను మూటగట్టుకొని దేవుని ఉగ్రతకులోనై కుటుంబ సాక్ష్యాలను పోగొట్టుకొంటున్నారు. కొందరైతే కుటుంబస్థులనే శాశ్వతంగా దూరం చేసుకుంటున్నారని తెలుస్తోంది. దేవుడు కుటుంబాలను కట్టమన్నారు. బిల్డింగులను కాదు. సేవను పాడుచేయుటకు అక్రమ ధన సంపాదనకు యేసును వాడుకొన్నవారెవరూ బాగుపడరు. దేవుడు వారిని నాశనం చేస్తారన్నది లేఖన సారాంశం. దేవుని ఆలయమైన మానవ దేహాన్ని లోకాశలవైపు నడిపి నాశనం చేయువారిని దేవుడెంతమాత్రం ఉపేక్షించరు.

**★ ఎవడైనను దేవుని ఆలయమును పాడు చేసిన యెడల దేవుడు వాని పాడు చేయును**

దేవుని సేవ లోకంలో ఉత్తమమైనదేకాదు అది సర్వోన్నతమైనది. దాన్ని ధనం కోసం, జనం కోసం వ్యాపారంగా మార్చకండి. శాపగ్రస్తులై దైవోగ్రతకులోనై కుటుంబీకులను, కుటుంబ సాక్ష్యాన్ని పోగొట్టుకోకండి. లోకంలో హెచ్చించిన దేవుడే పడద్రోయ సమర్థుడని ఎల్లప్పుడు గుర్తెరగండి. దేవుని యందలి భయంతో సేవను భక్తిగా చేయండి.లోకస్థుల దృష్టికి క్రీస్తుకి మాదిరిగా కన్పరుచుకోండి.

**★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"**

వై.కె.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 68

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం " శీర్షిక ముఖ్యోద్ధేశము.



- వై.ఎల్. రవిరాజు

## ★ నిన్ను అనేక జనములకు జనకునిగా నియమించితిని

మనుష్యులు పుట్టినది మొదలుకొని చనిపోయేంతవరకు అనేక రకములుగా జీవించుట చూస్తున్నాం. వారిలో దేవుని కోసం బ్రతికే వారికన్నా తమ కోసం తాము బ్రతికే వారి సంఖ్య అధికమన్నది జగమెరిగిన సత్యం. ఎందుకంటే వారికోసమే బ్రతకడానికి పుట్టారనుకుంటున్నవారే అనేకులు. అట్టివారు జీవితంలో వేరే వాటికి చోటు లేకుండా వారి స్వలాభాలకే కోసమే బ్రతకడం సాధారణంగా చూస్తుంటాం. అట్టివారికి దేవుని అవసరం కోరికలు తీర్చుకొనుటకే ఉంటుంది. ఎప్పుడో ఓ సారి... ఎవరో ఒకరు... దేవునికోసం చెప్పిన మాటలను తమ జీవిత ఛరమాంకంలో కొందరు గుర్తుచేసు కుంటుంటారు. వారి జీవితంలో దేవునికోసం బ్రతికేది, చేసేది అతి తక్కువగానే కన్పడుతుంది. ఇలాంటి జీవితం దేవున్నెరిగిన అనేక మంది క్రైస్తవుల్లో కూడా ఉండుట బాధాకరం. జీవితంలో యవ్వనం అంతా వారి కోసం బ్రతకడం, వృద్ధాప్యంలో దేవుడు నన్ను పిలిచాడని అనడం సర్వసాధారణమైపోతుంది. వృద్ధాప్యం వచ్చిన తరువాత దేవుని కోసం బ్రతకాలని అనుకుంటున్నారే తప్ప యవ్వనం నుండే దేవుని కోసం బ్రతుకుదామని అనుకోరు. ఇది అనేకుల్లో మనం చూడగలం. బ్రతికనంత కాలం నా కుమారుడు ప్రయోజకుడు కావాలని వాడి వల్ల మంచి పేరు తెచ్చుకోవాలని అనుకుంటున్నారు. కాని కొందరి జీవితాల్లోనే అలా జరుగుతుంది. కారణం ఏమిటని ఆలోచిస్తే... వారి పెంపకంలో లోపమే అని తెలుస్తుంది. వారి పిల్లల్లో ఊహలకు సంబంధించిన అనేక ఆలోచనలను బహు ఘనమైనవిగా భావిస్తూ వారిని పొగడుతుంటారు. వాటిని ఖండించక, దేవుని శిక్షలోనూ, బోధలోనూ పెంచక వీరే పిల్లల విషయంలో తప్పు చేస్తుంటారు. తద్వారా ఆయా పిల్లలు ఎదుగుతున్న కొలది వీరికే సంకటంగా పరిణమిస్తారు. మరి కొందరు లోకానికి కంటకులుగా మారుతారన్నది నిజం. అప్పుడు బాధపడి ఏం ప్రయోజనం? వారు ఇలా తయారైయ్యేందుకు కారణం వారు దేవుని లేఖనాలను బాల్యం నుండి ఎరుగక, పాటించకపోవుటేనని లేఖనాలు స్పష్టీకరిస్తున్నాయి. నా కన్నా ఎక్కువ ఎవరిని ప్రేమించకూడదని దేవుడు తన పరిశుద్ధ గ్రంథమందు చెబుతున్నారు. ఇది చదివిన అనేకులు కూడా దేవుని మాటను పెడచెవిన పెట్టి వారి పిల్లలను అమితంగా ప్రేమించడం జరుగుతుంది. దానివల్ల వారి పిల్లలను కోల్పోతున్న వారిని ఎంతో మందిని మనం చూస్తున్నాం. ఇదీ నేటి అనేక క్రైస్తవుల పరిస్థితి. మనం మన పిల్లల కన్నా దేవున్నే ఎక్కువ ప్రేమిస్తే మన పిల్లలను ఆయనే మనకంటే జాగ్రత్తగా, ప్రేమగా చూసుకుంటారు.ఈ సంగతి అందరూ గ్రహించేదెప్పుడో? ఇది చదివిన మీరైనా గ్రహిస్తే నాకు సంతోషం.అందును బట్టి దేవున్ని స్తుతిస్తాను. ఎందుకంటే మనం మన పిల్లలకంటే దేవునికే ఎక్కువ విలువిస్తున్నాం కాబట్టి. అబ్రహాము తన వృద్ధాప్యంలో ఉన్ననూ తనకు అనుగ్రహించిన బిడ్డను దేవుడు అడిగితే సంతోషంగా నిస్సందేహంగా అర్పించుటకు పూనుకున్నాడు. ఎందుకంటే దేవుడే ఆ బిడ్డను ఇచ్చాడు, దేవుడే తీసుకుంటున్నాడు అనే ఆలోచనాదృక్పథంలో అబ్రహాము ఉన్నాడు.

(వచ్చే సంచికలో...)

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

**క్రైస్తవ పుస్తక, పేపర్ల సాహిత్యంలో క్రైస్తవనాడు పేపరు ఓ నూతన ఒరవడి సృష్టించిందనుట నిర్వివాదాంశం.**

# రాష్ట్రంలో ప్రథమం

దేవుని మాటలను విని ఆచరించువారు తలగానే ఉంటారు గాని తోకగా ఉండరన్నది దేవుని వాగ్దానం.ఆ వాగ్దానాన్ని క్రైస్తవనాడుకూ వర్తింపజేసిన దేవునికి స్తోత్రం.

- ❑ ప్రభువైన యేసుక్రీస్తుని అనేక నామములతో లోకానికి ఘనంగా చాటిన ఎడిటర్ గల పేపరు క్రైస్తవనాడు.
- ❑ బైబిలుకు అతీతం సైన్సు కాదన్న సత్యాన్ని తమ రచనలతో విశదీకరించి రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది హృదయాలను రంజింపజేసిన తండ్రీకొడుకులు (వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజు) గల పేపరు క్రైస్తవనాడు.
- ❑ క్రైస్తవ పేపర్లలో సమకాలీన రాజకీయ వార్తా విశ్లేషణలతో పరిపాలనా విషయాలను జోడించిన తొలి పేపరు క్రైస్తవనాడు.
- ❑ లోకోక్తులు, టిప్స్‌ను క్రైస్తవ పాఠకులకు పరిచయం చేసిన పేపరు క్రైస్తవనాడు.
- ❑ సంఘాల్లోను, సభల్లోనూ ఎంత గొప్పవారిగా పరిగణింపబడినా వారి బోధల్లో గల తప్పులను ఎత్తి చూపి 'చాకిరేవు' శీర్షిక ద్వారా సరిచేయుటకు పూనుకొన్న పేపరు క్రైస్తవనాడు.
- ❑ 'దేవుని జ్ఞానం చెప్పినదేమనగా' శీర్షికలో అనేక దైవాత్మ సంగతులను అలవోకగా వివరిస్తూ ఆత్మాభిషేకం గల వారు బైబిలును ఎలా బోధిస్తారో రుచిచూపించిన పేపరు క్రైస్తవనాడు.
- ❑ అనేకమంది మీటింగుల వివరాలను వీలున్నంతవరకు అనేక సార్లు ఉచితంగా క్రీస్తు ప్రేమనుబట్టి ప్రకటించిన తొలి పేపరు క్రైస్తవనాడు.
- ❑ తన పాఠకులకు దైవాత్మ సంగతులెలా ఎరగాలో నేర్పుతుందేగాని ధనం సంపాదించుట ఎలా అన్నది నేర్పని పేపరు క్రైస్తవనాడు. ఎందుకంటే ఆ సంగతి క్రైస్తవనాడుకే తెలియదన్నది అతిశయోక్తి కాదు.
- ❑ చందాదారులకు పెళ్లి, పుట్టిన, స్మారక రోజుల ప్రకటనలను ఉచితంగా వేస్తామని ప్రకటించిన తొలి పేపరు క్రైస్తవనాడు.
- ❑ దేవుని కృప వలన చందాదారులు రాష్ట్రాలు దాటి ఉన్నా ఏనాడూ చందాల కోసం వారికి ఫోన్/ఉత్తరం ద్వారా సంప్రదించని పేపరు క్రైస్తవనాడు
- ❑ కొందరు చందాదారులైన పాఠకులు ఎదురైనా వారిని చందాలు కట్టండి అని అడగని మేనేజుమెంట్ గల పేపరు క్రైస్తవనాడు.

(అందుకున్కారణం వారు దేవుని పిల్లలు! వారిని అడగనవసరం లేదన్నది మాకు తెల్సు. మేమూ దేవుని పిల్లలమే గాబట్టి! దేవుని పిల్లలు ఒకరికొకరు క్షేమాభివృద్ధి కలిగించుకొంటారన్నది బైబిలు భరోసా. అది మా పూర్తి విశ్వాసం)

- ❑ మీ చందాలు లేకుంటే పేపరు నడపడం కష్టం, నెలకు ఇంత, అంత పంపండి లేక జీవిత చందా పంపండి అనే ప్రకటన వెలువరించని తొలి పేపరు క్రైస్తవనాడు.

(దానిక్కారణం రేపటి గురించి చింతంచవలదన్న ప్రభువుమాటే మాకు శిరోధార్యం. రేపటి ఆలోచనే వద్దన్న ప్రభువు మాటకు విలువ ప్రతి క్రైస్తవులు ఇవ్వాలి. రేపేమి సంభవించునో ఎవరికెరుక? ఆలోచించాలి!)

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

సం॥ చందా రూ. 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు ఉచితం! చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్. సంప్రదించండి : 9490266640, 9346960601.

# బైబిలు చదివి గ్రహించుటకు సులువైన మార్గం...!

- వై.కనకరాజు

*(గతసంచిక తరువాయి....)*

ఉదాహరణగా ఒక సందేహాన్ని చూద్దాం.

మానవులు ఏమి చేస్తే రక్షింపబడతారు ? దీనికి బైబిలు ఏమి చెప్తుంది.? :

పై సందేహానికి బైబిలు సమాధానం ఏమిటో , ఎన్ని చోట్లుందో చదివి ఒక క్రమంలో పేర్చి అర్థం చేసుకుందాం.

★ **భూదిగంతముల నివాసులారా, నా వైపు చూచి రక్షణ పొందుడి. (1)**

★ **అంతము వరకు సహించనవాడెవడో వాడే రక్షింపబడును.(2)**

★ **నమ్మి బాప్తిస్మము పొందినవాడు రక్షించబడును. నమ్మనివానికి శిక్ష విధింపబడును(3)**

★ **నీవును, నీ యింటివారందరును ఏ మాటలవలన రక్షణ పొందుదురో ఆ మాటలు అతడు నీతో చెప్పునని....(4)**

★ **ప్రభువైన యేసునందు విశ్వాస ముంచుము. అప్పుడు నీవును నీయింటివారును రక్షణ పొందుదురని చెప్పి ...(5)**

★ **యేసుప్రభువని నీ నోటితో ఒప్పుకొని , దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల నీవు రక్షింప బడుదువు(6)**

★ **ప్రభువు నామమును బట్టి ప్రార్థన చేయువాడెవడో వాడు రక్షింపబడును.(7)**

★ **కృపచేత మీరు రక్షింపబడి యున్నారు. (8)**

ప్రియులారా ! పై లేఖనాలు ఆసాంతం చదివారని తలస్తాను. మనం రక్షింపబడుటను గూర్చిన లేఖనాలు యెషయా గ్రంథ ం నుండి ఎఫెసీయులకు వ్రాసిన పత్రిక వరకూ కొంత ఒకచోట, మరికొంత ఇంకొకచోట దేవుడు వ్రాయించినట్లు స్పష్టంగా గ్రహించవచ్చు. పై లేఖనాలు ఒక వరుసక్రమంలో లేవని చూస్తే తెలుస్తుంది. మన రక్షణను గూర్చి దేవుని మనస్సు ఏం చెబుతుందో పై లేఖనాలను బట్టి తెలుసుకోవాలి. అదెలాగో లేఖనాలను వరసక్రమంలో పేర్చి గ్రహించుకుందాం. మొదటగా మనుష్యులు రక్షింపబడాలంటే వానికంటే ఉన్నతుడైన వానికోసం వెదకాలి. వాని చెంతకు చేరాలి. దేవుడే ఉన్నతుడని ఆస్తికుల అభిప్రాయం. అందును బట్టి ముందుగా దేవుడున్నాడని ఆయనే మనల్ని రక్షింపసమర్థుడని ఆయనవైపు చూడమని మొదటివాక్యం చెబుతుంది.

మనం రక్షింపబడాలంటే ముందుగా మనపై దేవుని కృప ఉండాలి. ఆ కృపను దేవుడే మన యెడల ఉచితంగా అనుగ్రహిస్తున్నాడని మరొక లేఖనం సాక్ష్యమిస్తుంది. అందువల్ల కృషిచేతనే రక్షింపబడ్డామన్న లేఖనం రెండవదానిగా చదాలి. మనము మన ఇంటివారును రక్షింపబడాలంటే మాటలు వినాలనిచెప్పే లేఖనం మూడవదానిగా చదవాలి. ఏ మాటలు వినాలని సందేహమొస్తే బైబిలే ఇంకొకచోట ఇలా సమాధానం ఇస్తుంది.

★ **వినుటవలన విశ్వాసము కలుగును, వినుట క్రీస్తును గూర్చిన మాటవలన కలుగును.**

కాబట్టి ప్రభువైన యేసునందు విశ్వాస ముంచుము. అపుడు నీవును నీయింటి వారును రక్షింపబడుదురనే లేఖనం నాలుగవ దానిగా చదవాలి. విశ్వాసముంచిన వారు యేసుని ప్రభువని నోటితో ఒప్పుకొని దేవుడు ఆయనను అదిసంభూతునిగా మృతులలో నుండి లేపెనని హృదయాలలో విశ్వసించమన్న లేఖనాన్ని ఐదవదానిగా చదవాలి. ఒప్పుకున్నవారు నమ్మినట్లే కాబట్టి బాప్తిస్మం పొంది రక్షింపబడాలని లేఖనం చెప్తుంది. దీన్ని ఆరవదానిగా చదవాలి. ప్రభువు నామాన్ని బట్టి ప్రార్థన చేయాలనే లేఖనాన్ని ఏడవదానిగా చదవాలి. అలా ప్రార్థన చేయువారు అంతమువరకు ప్రభువు కొరకు ఎటువంటి పరిస్థితులనైనా సహించాలి. అపుడే రక్షింపబడతామని చెప్పే లేఖనం చివరగా చదవాలి. అప్పుడే రక్షింపబడుటకు సంబంధించిన వివరణలో గల దేవుని మనస్సు కొంత మనం అర్థం చేసుకొన్నట్లు .

**రక్షణను గూర్చి వరుసక్రమంలో పేర్చి చదివి గ్రహించుకుందాం.**

1. దేవుని వైపు చూడాలి. 2. రక్షణ దేవుని ఉచిత కృప మాత్రమే 3. యేసుక్రీస్తుని గూర్చి వినాలి. 4. .యేసునందు విశ్వాసముంచాలి. 5. యేసుని ప్రభువని నోటితో ఒప్పుకోవాలి. 6. బాప్తిస్మం పొందాలి. 7. ప్రభువు నామాన్ని బట్టి ప్రార్థనచేయాలి. 8. అంతము వరకు సహించాలి.అపుడే రక్షింప బడతాము.

ప్రియులారా ! రక్షణను గురించి దేవుడు తన జ్ఞానాన్ని లేఖన రూపంలో ముందు వెనుకా కొంతకొంతగా వ్రాయించినట్లు గ్రహించారని నమ్ముతున్నాం. దేవుడు ఒక రక్షణ గురించి మాత్రమే కాదు. అన్నింటిని గురించి అలాగుననే తన గ్రంథంలో వ్రాయించారు. అవి ఏరి కూర్చుకొని ఒక వరుస క్రమంలో పెట్టుకొని చదివి గ్రహించువారే దేవుని ఉద్దేశ్యాలను ఎరిగినవారుగా ఘనపరచ బడతారు. దేవుడు మనకొరకు చేసిన ఉపదేశములను గురించి బైబిలునందు వ్రాయించిన లేఖనం ఒకసారి చదవండి.

★ **యెహోవా తన నీతిని బట్టి సంతోషము గలవాడై ఉపదేశక్రమమొకటి ఘనపరిచి గొప్ప చేసెను.**

పై లేఖనం చదివారుగా. ఆయన నీతిని బట్టి మాత్రమే ఆయన సంతోషిస్తారు. కనుక తన ఉపదేశములకు ఒక క్రమం ఆయనే ఏర్పరచు కొన్నారని గ్రహించాలి. ఆయన గ్రంథాన్ని ఆయనకిష్టమైనట్లు గానే మనం చదివి గ్రహించాలి. మన ఇష్ట ప్రకారం చదువుటకు, బోధించుటకు అది మన జ్ఞానం కాదు. దేవుని జ్ఞానం జాగ్రత్త సుమా !

ఆయన కిష్టులమై ఘనపరచబడదాం. బైబిలును మరింత అవగాహన చేసుకుందాం. బైబిలులో గల దైవ ఉద్దేశ్యాలను గ్రహించుటకు బైబిలునందే వెతుకుతూ తెలుసుకోవాలి. 'ప్రతిదానికి సంపూర్ణ వివరణ బైబిలునందు గలదు'. వెతుకుడి దొరకును అన్న ప్రభువు మాటను బట్టి వెతుకుదాం ! దొరుకుతుంది. మనల్ని గొప్ప చేస్తుంది. ఘన పరుస్తుంది. నిత్యజీవానికి వారసుల్ని చేస్తుంది. మరెందుకాలస్యం రండి ! మీకున్న సందేహాలను తీర్చుకొండి. అనేకులకు మేలుకరంగా ఉండునట్లు మీ సందేహాలను వ్రాయండి.

***ఈ ఆర్టికల్ క్రైస్తవనాడు తొలి వార్షికోత్సవ సంచికలో 'బైబిలు పై సందేహాలు!-సమాధానాలు!!' పేరిట ఇవ్వబడింది. అనేక మంది పాఠకుల కోరికపై మరోసారి పేరు మార్చి ఇచ్చాం. చదివి బలపడండి. మరిన్ని వివరాలు లేఖనానుకూలంగా దైవాత్మ తోడుగా ఇచ్చేందుకు మా కొరకు ప్రార్థించుడి***

*11-06-2010న ప్రభువునందు నిద్రించిన సహోదరులు*

## జె.యేసుదాసు



ఈయన ఆరిలోవలో సేవచేస్తున్న పాస్టర్ జె. స్టీవెన్ కు చిన్న అన్నయ్య.

*లోకోక్తులు : ❁ మౌనం నిజమైన నేస్తం. అదెప్పటికీ నమ్మకద్రోహం చేయదు.*
*❁ తను ప్రేమించిన స్త్రీకోసం మగాడు ఏదైనా చేస్తాడు... ఆ ప్రేమను కొనసాగించడం తప్ప!*
*❁ సాధారణంగా గొప్పవాళ్లు ఆ గొప్పతనాన్ని కేవలం తమ తెలివితేటలతో కాకుండా నిరంతర పరిశ్రమవల్ల పొందుతారు. - బ్రూస్ బార్టన్*

# A WHOLE PART, AND PART OF THE WHOLE /Galatians 2:1-10

In the early chapters of Galatians, Paul conveyed both his independence as an apostle, called and commissioned by God, as well as his solidarity as he ministered with the other apostles. Paul's problems were not with the other apostles, but with those false teachers who sought to drive a wedge between Paul and the apostles.

**Evidence of Independence:**
Paul was not sent by human authority (1:1)
Paul claimed that his account ability was to God (1:10).
Paul's aim was to please God (1:10).
Paul's message was not derived from human sources, or reason but by divine revelation (1:11).
Paul's conversion and subsequent ministry did not come as a result of consultations with anyone (1:16).
Paul took the initiative in contacting Peter (1:18).
**Evidence of Solidarity:**
By traveling with Barnabas and Titus, paul demonstrated that he was unified with the Christian community. The fact that Barnabas was a new and Titus was a Greek showed that Paul could work with others and had support from key leaders in Asia (2:1).
The rest of the apostles affirmed Paul's message to be the true gospel and his ministry to be directed to the Gentiles (2:7).
Jesus was clearly working through both Peter and Paul (2:8).
The apostolic band demonstrated their unity with Paul and Barnabas by publicly accepting them as co-workers. They were adding their endorsement to Christ's commission (2:9).
Later Paul lovingly confronted Peter as an equal about an inconsistency in Peter's behavior (2:14).

**జీవజలములు మినిస్ట్రీ అధినేత రెవ. ఎ. షాలేమ్ ఇశ్రాయేలు (విశాఖపట్నం) సౌజన్యంతో....**

# విశాఖయే తెలుగు బైబిలుకు పుట్టినిల్లు

*(గతసంచిక తరువాయి....)*



**బ్రదర్ కె. చిట్టిబాబు**
**అసిస్టెంట్ డైరెక్టర్, రాష్ట్ర పురాతత్వ పరిశోధనశాఖ, విశాఖపట్నం**

డిగ్రాంగు గ్రీకు భాషలోనుండియు, ఆనందరాయర్ తమిళములో నుండియు తెలుగులోనికి అనువాదము చేసిరి. క్రీ.శ.1810 సంవత్సరము జూన్ నెలలో డిగ్రాంగు ఇట్లు వ్రాసెను. దేవుని వాక్యమును యథార్థముగ తెలుగులోనికి బాషాంతరము చేయుట ఆవశ్యకము. కావున మిషనెరీలు తక్కిన పనులన్నిటికన్న బైబిలు బాషాంతరము చేయుటకు ప్రాధాన్యత నియ్యవలెను. ఈపని ప్రారంభమైనందువలన నాకు చాల సంతోషము. ఇలా వ్రాసిన మరుసటి నెలలోనే డిగ్రాంగు మరణించెను. జూలై 12 వ తేదీన మరణించుచు డిగ్రాంగు ఈ చివరి మాటలు పలికెను. భాషాంతరము చేయుటకు నేను బ్రతికి యుండనవసరము లేదు. నేను లేకపోయినప్పటికి ప్రభువు ఈపనిని కొనసాగించును అనే నిరీక్షణతోనే అతడు మరణించెను. ఈయన చెప్పినట్లుగానే క్రీ.శ.1812 లో మత్తయి, మార్కు, యోహాను సువార్తలు తెలుగులో ప్రచురింపబడెను. తరువాత క్రీ.శ.1812 లో ప్రిట్‌చెట్ అనే మిషనరీ విశాఖపట్టణం వచ్చి, ఆనందరాయర్, జాన్ గోర్డనుల సహాయముతో క్రొత్త నిబంధన తెలుగు అనువాదము పూర్తి చేసెను. అనువాద పని ప్రారంభించిన ఆరేండ్లలో అనగా క్రీ.శ.1818 సంవత్సరమున క్రొత్త నిబంధన మద్రాసు నందు అచ్చువేయబడినది. ఇప్పుడు దాని ప్రతి యొకటి సికింద్రాబాదు సహాయ సంఘ పుస్తక భాండాగారములో భద్రపరచబడియున్నది. ప్రిట్ చెట్ 1824 లోను గోర్డను 1828లో మరణించిరి.

తొలి తెలుగు బైబిలు అనువాద ప్రక్రియ ఆయా కాలాలలో ఆయా ప్రాంతాలయందు అనేక మిషనెరీలచే ప్రారంభించబడి అనేక శోధనలను తట్టుకొని చివరకు విశాఖపట్టణంలోనే తొలి తెలుగుక్రొత్త నిబంధన రూపు దిద్దుకోవటం తెలుగు క్రైస్తవ లోకానికి మరిముఖ్యముగా విశాఖ క్రైస్తవులకు గర్వకారణం. తెలుగు బైబిలుకోసం ఇంతటి కృషి సల్పిన వారి సమాధులు విశాఖలోనే వుండటం ఒక విశేష ప్రాధాన్యత! అయితే వాటిని పరిరక్షించుటలోను, అనేక ఆత్మలు రక్షణకు కారకులైన వీరిని గురించి భావి క్రైస్తవ సమాజానికి తెలియజెప్పుటలోను, వీరిసేవలను గుర్తించుటలోను విశాఖ క్రైస్తవసమాజము పూర్తిగా విఫలులైనారని చెప్పక తప్పదు.

తెలుగు క్రైస్తవ చరిత్రలో ఇంతటి ముఖ్యమైన ఘట్టానికి కేంద్రమైన విశాఖ మహానగరమును క్రైస్తవలోకం గుర్తించకపోవటం, ఆ మహనీయుల సమాధులు పరిరక్షణ లేక అపరిశుభ్రవాతావరణంలో శిధిలాలుగా మిగిలియుండటం విచారించదగ్గ విషయం! కడు శోచనీయం!! ఇకపైనైనా ఈ విషయంలో అందరు ఏకాభిప్రాయంతో స్పందించాలని ఆశిస్తున్నాం. (గతేడాది క్రైస్తవనాడు ప్రత్యేక సంచికలోని శీర్షిక పాఠకుల కోరికపై మరలా ఇవ్వడం జరిగింది.)

# చాకిరేవు

-ఎడిటర్




**★ జనులు నీ ధర్మశాస్త్రము ననుసరింపక పోయినందుకు నా కన్నీరు ఏరులై పారుచున్నది.**

*(గతసంచిక తరువాయి....)*

అంతగా మేము ప్రార్థిస్తున్నను శ్రమలెందుకు వస్తున్నాయని అట్టి వారు ఆలోచించుకోవాలి. వీరిలో మరికొందరైతే దేవుని పనులు చేస్తున్నామని చెప్తుంటారు. అంటే ధర్మాలు, సహాయాలు, రోగులకొరకు సహాయం, దేవునికే ఆలయాలు, అన్నదానాలు మొదలగు నవన్నమాట! అయినను వారి క్రియలు వారిని అనేక సార్లు కాపాడలేక పోవుటను చూస్తుంటాం. అటువంటివారు ఒకటి ఆలోచించాలి. దేవుని పనులంటే అవేనా? అవే అయితే అటువంటి పనులు క్రైస్తవేతరులెందరో చేస్తున్నారు. వారికి వీరికి తేడాఏంటి? వారికి బైబిలు లేదు. యేసుక్రీస్తునెరుగరు. తేడా ఇరువురి మధ్య బైబిలు కనబడుతుంది. తద్వారా క్రైస్తవులు యేసుక్రీస్తుని తెలుసుకుంటుంటారు. తెలుసుకుంటున్న వీరు క్రీస్తు పనులు సంపూర్తి చేయాలికదా. చెయ్యాలంటే క్రీస్తు ఏమి చేయయ్యమన్నారని గ్రహిస్తే... సర్వలోకానికి వెళ్ళి సువార్త చెయ్యమన్నారు. అందువల్ల మన బ్రతుకుకాలంలో క్రీస్తుసువార్త మనకందుబాటులో ఉన్నలోక భాగంలో ప్రకటించాలి. అందులో భాగమే అనాథలను విదవంద్రులను ఆదరించుట. దేశాధికారులను నాయకులను గౌరవించుట. దేశసార్వభౌమత్వాన్ని కాపాడుట. దేశాభివృద్ధిలో పాలుపంచుకొనుట. తద్వారానే క్రైస్తవులకున్న ప్రేమను లోకానికి కనబర్చగలం. అట్టి ప్రేమ మనకు కేవలం యేసుక్రీస్తును నమ్మి అనుసరించుటవల్ల మాత్రమే లభించిందని లోకానికి సాక్ష్యంగా మన జీవితం సాగాలి. మనం లోకంలో క్రీస్తుకు సాక్షులం. మనకుంటుంబాలతో సహదేవుని మహిమ పరచాలి. అటువంటి ప్రేమ మనం కుటుంబాలతో సహా కలిగివుంటే మనమేమి అడిగినను మనయందు మహిమ పొందుటకు ఆయన నెరవేర్చును. మన తప్పులను అనుక్షణం క్షమిస్తూ సరిచేస్తూ మనల్ని లోకానికి ఘనంగా చూపే దేవున్నే మనం కలిగున్నాం. మనమలా జీవిస్తూ ప్రార్థిస్తాద్దాం! ప్రార్థనకు జవాబు వెంటనే పొందుదాం!! మా కొరకు ప్రార్థించండి! అని ఎదుటివారిని అడిగినవారు వారి కొరకు ప్రార్థిస్తున్నారా అన్నది ఎవరికి వారు చూసుకోవాలి. ప్రార్థించనున్నప్పుడు కొన్ని అక్కరలు చెబుతారు. వారికోసం ఎదుటివారు ప్రార్థిస్తే వీరి అక్కరులు తీరుతాయని నమ్మకం. వీరి అక్కరలు తీరితే వీరు అన్ని విధాలా అభివృద్ధి పొందితే ఎదుటివారు వీరికి కనబడ్తారా అన్నదీ ఓ ప్రశ్నే. క్రైస్తవులలా ఉండరాదు. ఒకరి బాగుకోసం ఇకరు 'మనస్పూర్తిగా' ప్రార్థించువారే క్రీస్తు మనసెరిగినవారు. అపుడే మన బ్రతుకుల్లో దైవశక్తితో అద్భుతాలు చూస్తాం. అనేకులకు కనబర్చుతాం. అందరము సమృద్ధిగా ఉంటూ ఏకాత్మ కలిగినవారమవుతాం. <u>ప్రార్థనలవల్ల మనకు ఏమి లభించినా అది ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించుటకు ఉపయోగించాలి.</u> అపుడే మనము, మనకుటుంబాలు బహు ఆశీర్వాదానికి లోనై 'మహిమ' పరచబడతాయి. అట్టి ఆశీర్వాదం పొందుటకైనా మన కున్నదాంట్లోనే 'ప్రభువు వాక్యముశీఘ్రముగా వ్యాపించుటకు సహకరిద్దాం. దేవుని లేఖనాన్ని నెరవేరుద్దాం.'

**★ తుదకు సహోదరులారా! మీలో జరుగుచున్న ప్రకారము ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును మేము మూర్ఖులైన దుష్టమనుష్యుల చేతిలో నుండి తప్పింపబడు నిమిత్తమును మాకొరకు ప్రార్థించుడి.**

**★ మీరు సంపూర్ణులు కావలెననియే ప్రార్థించుచున్నాము**

*<u>లోకోక్తులు :</u>* ❁ వ్యక్తి విరాట్ స్వరూపమే రాజ్యం అని పేర్కొన్నది ప్లేటో

❁ ప్రజలకు ఉత్తమ జీవనాన్ని అందించడానికి ఏర్పడ్డ ఒక సహజమైన సంస్థయే రాజ్యం అన్నది.

❁ సమానత్వం అసహజం, అవాంఛనీయం అని భావించింది అరిస్టాటిల్.

❁ స్వేచ్ఛ అనే సమస్యకు పరిష్కారం సమానత్వమే - పోలార్డ్

**MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)**

**(A Theological Institute of Vision Natives)**

***Affiliated to Senate of Serampore College (SSC)***

Master's College of Theology (MCT), offers Theological Education under the ministry of *Vision Natives.* MCT trains nationals, as Godly and Dynamic leaders to serve their nation. Medium of instruction is English. Courses begin in the third week of June every year. Dedicated men and women above 18 years may apply. Filled in applications are to reach by 15th May.

COURSES OFFERED

| | | | |
|---|---|---|---|
| Bachelor of Divinity (B.D.) | SSC Degree | 4 Years | Degree Passed from any Recognised University |
| Bachelor of Divinity (B. D) | SSC Degree | 5 Years | XII / Inter Passed (OR) Equivalent |
| Certificate of Theology (C.TH) | MCT Diploma | 2 Years | X Passed |
| Pre-Theology | MCT Certificate | 1 Year | X Passed |

For Application & Prospectus send Rs. 100/- M.O. or Demand Draft in favour of :

Master's College of Theology
Plot No 5-7, Kommadi Road, Madhurawada, Visakhapatnam-530 041, Andhra Pradesh, South India
Phone No : 0891- 2739803 & 2526342 ; e- mail : mctvizag@sify.com

ఓఫీర్ మినిస్ట్రీస్ అగాపే టి.వి. క్లబ్ అందరూ ఆహ్వానితులే...

**2వ, వార్షికోత్సవం**

స్థలం : ఉడా చిల్డ్రన్స్ థియేటర్, సిరిపురం, విశాఖపట్నం

తేది : 07-07-2010 ఉదయం 10 గం॥ల నుండి సాయంత్రం 4 గం॥ల వరకు

వీక్షించండి! శుభవార్త ఛానల్లో

**సత్యవేదసారం**

ప్రతీ గురువారం
రాత్రి 10 గం॥ల నుండి 10:30 గం॥ల వరకు

ఆర్గనైజర్: పాస్టర్ వేల్పుల సత్యనారాయణ (విశాఖపట్నం)

Rokkam Raju

**SHARON SERVICES**

(REPUTED CHRISTIAN)

**DESIGNERS & PRINTERS**

HYDERABAD

CALL : 9247859435, 9705211609

★ నాకు విధింపబడిన దానిని ఆయన నెరవేర్చును అట్టి పనులను ఆయన అనేకముగా జరిగించువాడైయున్నాడు

*THE DELIBERATE NEED OF OUR NATION AT PRESENT :*

# CIVILIZATION OR EVANGELIZATION?

I greet you in the most wonderful name of My Lord and Saviour Jesus Christ. Especially on the eve of first Anniversary of Christavanaadu. It is my earnest Prayer that God will bless each edition to be a great edification to the Christian Community and bring glory and honour to God.

Our Nations population is growing so fast, but the growth of the Church is not capable enough to evangelise such mighty increase of population.


The Challenge is so great that is to meet the real need of our nation. Our nation's population is so great. Science and technology, medicine and education reached unto paramount heights. But most of the people are not able to rise up in spritual heights. Most of them are sinking in such a terrible society where there are no moral heights. Lawlessness is increasing day by day because man has fallen intellectually, physically, socially and spirituality. Sin is increasing everywhere and in all walks of people. Sin is reigning upon the humanity. People are being corrupted and caltivated in many areas of life. Religion and education miserably failed to bring an impact on the lives of millions around the globe. We need to recognize the spiritual emptiness in personal lives, family lives and in the society at large. Many of the people are neglecting the priorites in life. Most of the people are defeated, depressed, discontented, discouraged, and backslidden even in the congregation.

Our nation to-day is facing many problems because of ineffective leadership both in Educational & Religious Organisations. Younger generation is being confused seeing the tragedy of weak men placed in higher positions. Moral standards are almost deteriorated. One of the failures of the present day church is interest in the traditions and commandments of men according to **Mathew 15:9.** We have many professional men, highly talented and learned but not annoited by God.

In view of such critical conditions of the nation - The Church ought to recognise its deliberate need and the greastest responsibility to meet the need of the increasing population. The Church need a mighty revival, which means "bringing back to the freshness of life". Christians coming back to experience a new kind of life, the abundant life which is promised by Jesus Christ. This revival involves not just a reformation but conviction of the exceeding greatness of sin, regeneration and a great cleansing. It also involves responding to the infalliable and indispendsable word of God.

The Church lost its vision, that is a revealation from God which is higher than any human method and counsel. As we all know -- where there is no vision, people perish. So the church must come back to the vision of the early Church that is to reach the unreached millions. So the desperate need of our nation is not civilization but **Evangelization.** Evangelism is the heart beat of the Church. It is the Birth of Chirst, Death of Christ and Resurrection of Jesus Chirst. He is the only source of peace, happiness & joy to the entire world. Only through this Gospel, people shall be liberated from the bondage of sin, sickness and Satan. This gospel has such a great power to influence all classes of people irrespective of caste, creed religion and culture. Revival brings a breakthrough inside the church in the lives of people. Through evangelism, we can see a great change in our generation. Evangelism is not just an activity but it is the work of the Holy spirit. **It is the wonderful and most glorious ministry of Holy spirit.**

God is not seeking for better men and women or better methods to influence the millions of people because God will never annoint the better methods of the people. God is truly seeking for committed, faithful and dependable men who will surrender their lives for this great unfinished task. **What is your contribution in this Glorious Ministry?**



Rev. Dr. **M.A. Paul**
**Visakhapatnam**

# బైబిలుపై సందేహాలు, ప్రశ్నలు - జవాబులు

★ అజ్ఞానముగా మాటలాడు మూర్ఖుల నోరు మూయించుటే దేవుని చిత్తం.


<u>*ప్రభువునందు ప్రియులకు!*</u> చాన్నాళ్ల నుండే పై విషయంలో అనేక తర్జన భర్జనలు జరుగుతున్నాయి. అది మనలో అత్యధిలకు తెలిసిన సంగతే.అయితే కొన్ని సార్లు ఆయా ప్రశ్నలవల్ల విశ్వాసుల్లో అనేకులకు దేవుని యెడల అనుమానం వస్తుండుట సహజం. కొందరిలోనైతే విశ్వాసమే సడలిపోవుటకు ఆస్కారమేర్పడుతుందని వింటుంటాం. కొందరు క్రైస్తవులు కూడా ఇట్టి వాటివల్ల ముస్లింలుగా మారిన వైనం అక్కడక్కడ చూడగలం.అందుకనేక కారణాలుండొచ్చు గాని ప్రధమ కారణంగా వారు ఆయా ప్రశ్నల్నే చూపెడుతుంటారు.వాటికి జవాబులు దొరక్కే సత్యం కోసం ఆలోచించే మేము బైబిలును విడిచామంటూ చెప్పుకొస్తుంటారు. ఇటువంటి వెన్నో మా దృష్టికొచ్చాయి, వాటికి ఫుల్‌స్టాప్ పెట్టాలన్న నిర్ణయానికి క్రైస్తవనాడు వచ్చింది.ఇదే ఆలోచన కలిగిన వారిలో క్రైస్తవనాడు ఓ భాగమైంది. ప్రతి ప్రశ్నకు లేఖనాను కూలంగా జవాబులిస్తూ అందర్నీ ఆయత్తపర్చడమే క్రైస్తవనాడు ముఖ్యోద్దేశం. ఈ జవాబులు క్రైస్తవులందరికి చేరాలంటే ఒక్క క్రైస్తవనాడుకే సాధ్యం కాకపోవచ్చు, కాబట్టి చదివిన వారందరూ ఆయా జవాబులను ఇతర క్రైస్తవవులతోను, ప్రశ్నించే క్రైస్తవేతరులతోను పంచుకోండి. తద్వారా అట్టి ప్రశ్నలు మరెవ్వరూ వేయకుండునట్లు చేయగలం. రండి! మరెందుకాలశ్యం? మనం కూడి బైబిలు ఔన్నత్యాన్ని లోకానికి చాటుదాం. మన తండ్రియైన దేవునిని, మన ప్రభువును రక్షకుడైన యేసుక్రీస్తు వారిని అందరిలో మహిమ పరుద్దాం. తద్వారా మనం మహిమపరచబడదాం. -వైకెయార్

**ప్రశ్న: ఆ దినమందు అనేకులు నన్ను చూచి ప్రభువా ప్రభువా, మేము నీనామమున ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్లగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు చేయలేదా? అని చెప్పుదురు. అప్పుడు - నేను మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా, నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదును. (మత్త 7:22,23)**

**పై లేఖనాన్ని బట్టి యేసు పేరున పై చెప్పినవన్నీ చేయువారు క్రైస్తవులే గదా? వారందరు దేవున్ని పూజింపలేదు. యేసుని పూజించారు. అది దేవుని పద్ధతికాదు. కాబట్టే వారందరూ యేసుచే వెళ్లగొట్టబడుతున్నారు. నరకానికి పోతున్నారు. అందువల్ల తండ్రియైన దేవునినే ఎవరైనా పూజించాలని, యేసుకాదని గ్రహించాలి. అందుకు సాక్ష్యం పై లేఖనమే అంటూ సందేహించు వారికి ....**

<u>*జవాబు :*</u> యేసును ఆరాధించినా లేక పూజించిన క్రైస్తవులను నరకానికి యేసే పంపుతారన్నది అవగాహనా రాహిత్యమే. బైబిలునందు దైవోద్దేశాలను సంపూర్ణంగా ఎరిగేందుకు అనేకచోట్ల ఉన్న అట్టి లేఖనాలను సమకూర్చి 'ఓక్రమంలో' పేర్చుకొని చదవాలి. అపుడే ఆయా అంశానికి సంబంధించిన దైవోద్దేశం ఏంటన్నది ఎవరైనా సుళువుగా అర్థం చేసుకోగలరు. ఇందుకు ఆధారం 'కొంత ఇచ్చట కొంత అచ్చట యెహెూవా వాక్యము మీకు వచ్చును' అన్న లేఖనం. క్రైస్తవనాడు పాఠకులకు ఇది తెలిసిన సంగతే. యేసు సువార్త చేస్తూ సంచరిస్తున్న కాలంలోనే ఓ సంఘటన బైబిల్లో నమోదు చేయబడింది. అదేదనగా - శిష్యులాయన దగ్గరకొచ్చి ఎవరో ఒకడు నీ పేరున దెయ్యాలు వెళ్లగొడుతున్నాడని చెప్పారు. కాబట్టి ఆనాడే కాదు గాని నేడు కూడా ఎందరో యేసుకి సంబంధించిన గ్రంథం పట్టుకొని ఆయన్ను నమ్మని వారున్నారు. యెహెూవానే నమ్మాలి యేసుని కాదన్న వారూ ఉన్నారు. అనేకుల బోధ క్రీస్తుదే కాని బ్రతుకు మాత్రం లోక సంబంధమే అయినా వారందరు అవసరానికి యేసుని గురించి మాట్లాడకండా ఉండలేరు.ఈ కోవకు చెందిన వారు, ప్రవచించువారు (ఇట్టి వారెందరో వారి జీవితాల్లో జరిగే వాటినే ఎరుగలేకున్నారు) దెయ్యాలను వెళ్లగొట్టువారు (నిజంగా వెళ్లగొడతున్నారా?), అద్భుతాలను చేయువారు (నిజంగా అద్భుతాలు చేస్తున్నారా?) 'నరకానికి పోవుదురని' యేసు పలికిన లేఖనాన్ని బట్టి సుళువుగా చెప్పగలం. యేసుని నమ్మిన వారందరిని గురించి అక్రమముచేయు వారలారా నా యొద్దనుండి పొండి, నేను మిమ్మును ఎన్నడును ఎరుగను అని యేసు అనుటలేదు. <u>'అనేకులు'</u> అని అక్కడ వ్రాయబడిందే గాని అందరినీ అనికాదు. అంటే కొట్లాదిగా గల క్రైస్తవుల్లో, క్రీస్తుని లేఖనాలప్రకారం ఎరుగక తమ బ్రతుకు తెరువు కోసం, జనంలో పలుకుబడికోసం వాడుకొన్న <u>'అనేకులను'</u> గురించి యేసు అక్కడ మాట్లాడి వెళ్లగొడ్తున్నారని గ్రహించాలి. ఇంతకూ క్రైస్తవులైన వారందరూ చేయాల్సిందానికి దేవుడు <u>'ఓ క్రమం'</u> ఏర్పరచారు. ఆ క్రమంలోనే తండ్రియైన దేవునిని, మన ప్రభువైన యేసుక్రీస్తు వారిని ఎరగాలి. వారిని కలిగి జీవించాలి. ఇతరులకు సాక్ష్యంగా మాదిరి చూపించాలి. అట్టి వారే నిత్యజీవానికి పాత్రులని యోహాను సువార్తలో చూడగలం. అలా 'ఓక్రమంలో' ఎరుగుతూ తామెరిగిన దాన్ని తెలియని వారికి తెలియజెప్పేవారే క్రీస్తు శిష్యులు. దేవుని ఆజ్ఞగా క్రైస్తవులకు ఇవ్వబడింది సువార్త ప్రకటించమని. సువార్తంటే యేసు జనన, మరణ, పునరుత్థానాలని బైబిలు చెప్తుంది. కాబట్టి సువార్త చేయుటే 'క్రమం'. సువార్త చేస్తుంటే దేవుడే ఆయా పరిస్థితులకు అవసరమైన అనేక సూచన క్రియలను చేసి తన వాక్యాన్ని బలపర్చుకుంటారన్నదీ బైబిలు భరోసానే. సువార్తను చేయక, ప్రవచిస్తామని కొందరు, దెయ్యాలు వెళ్లగొడ్తామని ఇంకొందరు, అద్భుతాలు చేస్తామని మరి కొందరు బయల్దేరుతున్నారు. ఇది లేఖన విరుద్ధం, కాబట్టే అట్టి వారెందరో తమ, తమ కుటుంబ సాక్ష్యాలను పొగొట్టుకొంటున్నారు. దేవుని ఉగ్రత 'అక్రమం' చేయు అట్టి వారిపై కుమ్మరించబడుట చూస్తున్నాం. దేవుడు ప్రతి దానికి ఓ 'క్రమం' ఏర్పరచారు. తుదకు తన ఉపదేశానికి కూడా ఓ 'క్రమం' ఏర్పరచి గొప్ప చేసెను అని లేఖనాల్లో వ్రాయించారు. కాబట్టి క్రీస్తుని అనుసరించే వారందరూ దేవుడేర్పరచిన క్రమమేదో ఎరిగి అందుకనుగుణంగా జీవించాలి. అంతకు మించి ఏం చేసినా, ప్రవర్తించినా 'అక్రమం' చేయువారి కోవలోకే చేరిపోయి నరకానికి జారిపోతారన్నది గుర్తెరగాలి.

యేసుక్రీస్తు న్యాయపీఠం ఎదుట మరణాంతరం నిలబడే ప్రతి క్రైస్తవులు ప్రభువా, నీ సువార్తను నీవేర్పరచిన విధంంగానే ప్రకటించామని చెప్పుకోగలగాలి. అంతేగాని సువార్త చేయక ప్రవచనాలు చెప్పాం, దెయ్యాలు వెళ్లగొట్టాం, అద్భుతాలు చేసాం అని దేవుడు మాత్రమే చేయగలిగినవి. ఆ మహిమ ఆయనకే చెందాలి. మేము చేసామని చెప్పుకొంటే నరకం ఖాయం. ఆ మహిమను ఆయనకే చెందనీయండి. అది మీరు పొందేందుకు ప్రయత్నించుట తగదు సుమా!



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# దేవుని ఎవరైనా చూచారా!

①

★ సకలయుగములలో '<u>రాజైయుండి</u>' '<u>అక్షయుడును</u>', '<u>అదృశ్యుడునగు</u>' '<u>అద్వితీయ</u>' దేవునికి....

తాను ఏర్పరచుకొన్నవారందరూ వివేకము కలిగి తనను వెదకాలని దేవుని ఉద్దేశ్యం. ఇంతకూ వివేకమంటే? బైబిల్లో చూద్దాం...

**★ దుష్టత్వము విడుచుటయే 'వివేకమని' ఆయన నరులకు సెలవిచ్చుచున్నాడు**

దుష్టత్వం మనుష్యులు వీడేందుకు దేవుని లేఖనాలను బట్టి గద్దించబడాలి. వారు ఆ గద్దింపును సంతోషముగా స్వీకరించాలి.

**★ గద్దింపు'ను' వినువాడు వివేకియగును ...**

బైబిలునందు పాత నిబంధనలో అనేక చోట్ల దేవుని చూసారు అని వ్రాయబడిఉంది. దాన్ని ఆధారం చేసుకొని అనేక మంది మేమును దేవుని చూచాం అని చెప్పుకుంటూ తిరుగుతున్నారని మనకు తెలుసు. క్రొత్త నిబంధనలో ప్రభువైన యేసుక్రీస్తు పలికిన మాట.....

**★ హృదయ శుద్ధికలవారు ధన్యులు; వారు దేవుని చూచెదరు**

దేవుని చూచామన్నవారు పై లేఖనాన్ని ఆధారంగా తమ వాదానికి బలం చేకూర్చునట్లు వాడుకొందురు. ఈ అంశంపై బైబిలునందున్న లేఖనాలను మనం పరిశోధిస్తూ తెల్సుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.బైబిలునందున్న దేవుని ఉద్దేశ్యాలే మనకు అవసరం. మనుష్యులు తమకనుకూలంగా చెప్పు ఆలోచనలు ఎవరినీ బాగుపరచలేవు. దేవుని చూచామని చెప్పేవారి దాంట్లో నిజమెంత? అని చూచుకోవాల్సిన అవుసరం అందరికి ఉంది. గుడ్డిగా ఎవరి మాటలను నమ్మరాదు. ఇందుకు బైబిలే మనకు ఆధారం. కాబట్టి ఈ విషయంలో లేఖనాలను గ్రహించుటకు చేయు చిన్న ప్రయత్నమే ఈ 'దేవుని ఎవరైనా చూచారా!'

పాత నిబంధనాకాలంలో వ్రాయబడిన అనేక సంగతులను గురించి కొత్త నిబంధనలో అనేక చోట్ల దేవుని ఉద్దేశం వివరించబడింది. మానవుల జ్ఞానం పెరుగుతున్నకొలది దేవుని జ్ఞానం అర్థం చేసుకొనుటలో ఆ జ్ఞానం కొంత మాత్రమే ఉపయోగపడ్తుంది. దేవుని జ్ఞానం అర్థమవాలంటే పరిశుద్ధాత్మ సహాయం తప్పని సరి. లోక జ్ఞానం నేర్చుకొను నప్పుడు తరగతి తరగతికి పాఠాలు మారుతుంటాయి. విద్యలో ఎదుగుతున్న కొలదీ పాఠాలను కొంత కొంతగా పెంచుతూ పోతుంటారు. విద్యార్థులు ఆయా తరగతులయందు అంతవరకు ఉన్నదాన్ని మాత్రమే అర్థం చేసుకోగలరు. కళాశాలల్లో తరగతులు పెరుగుతున్న కొలది దానికి సంబంధించిన జ్ఞానం పుస్తకాల్లోను పెంచి ఇస్తుంది ప్రభుత్వం. పాతనిబంధనా కాలంలో ఉన్న కాలమాన పరిస్థితులను బట్టి వారు దేవుని దూతలను కూడా దేవునిగానే తలచారని అందును బట్టి దూతను చూసినను వారు దేవుని చూసినట్లుగానే చెప్పుకున్నారు. దేవుడు అబద్దమాడని వారని మనం ఎరుగుదుము. దేవుడు మోషేతో మాట్లాడుచు.....

**★ నీవు నా ముఖమును చూడజాలవు; ఏ నరుడును నన్ను చూచి బ్రదుకడనెను.**

ఇంత ఖచ్చితంగా దేవుడు తనను గూర్చి మోషేకు చెప్పగా వ్రాయబడిన లేఖనాన్ని మనం చూశాం. కాబట్టి మనకు అతీతమైన సంగతులేవైనా జరిగినపుడు దానిని మనం దైవత్వానికి సంబంధించినదానిగా భావిస్తాం. అందువలన మోషేకు దేవుడు తనను గురించి చెప్పినను ఆప్రభావాన్ని దేవునిగా తలచినట్లు మనం గ్రహించుకోవాలి. మోషేకైనా, మరెవరికైనా కనబడినట్లుగా వ్రాయబడినవన్నియును దూతలే సుమా! ఈ విషయంలో మోషేకు మొదటిసారి పొదభాగంలో కనబడినట్లు వ్రాయబడిన లేఖనాన్ని మనం చూద్దాం!

**★ ఒక పొదనడిమిని అగ్నిజ్వాలలో <u>"యెహోవాదూత"</u> అతనికి ప్రత్యక్ష మాయెను.**

ఇది మొదలు మోషేకు కనబడినది దేవుని దూతగా మనం గ్రహించుకోవాలి. ఈ విషయమై క్రొత్త నిబంధనలో హెబ్రీ పత్రికలోను వివరణ ఉంది. కాబట్టి దేవుడు అప్పటినుండి క్రీస్తున్న క్రొత్త నిబంధనాకాలం వరకును ఒక మాటే చెప్పారు. ఆనాడు మానవులకున్న జ్ఞానపరిధిలోనే వారాలోచించుట వలన దూతను దేవునిగా భావించారు. కాని గ్రంథంలో ఉన్న జ్ఞానం దేవునిది కావున ఆయన మానవజ్ఞానాలోచనబట్టి వారు వ్రాసినా తనయొక్క ఉద్దేశాలను కూడా వ్రాయించారు. ఆయనకు తెలుసు మనకు కనబడింది తన దూతయని. బైబిలును చదువునపుడు మానవా లోచనలు - దేవుని ఆలోచనలు అని విభజించుకుంటూ చదువుట బహు అవశ్యకం.

పై వివరణకు అనుకూలంగానే యాకోబుకు కనబడినది కూడా దూతయే అని మనకు లేఖనం (దేవుని జ్ఞానం) చెప్తుంది. కాని యాకోబు మాత్రం దూతను దేవునిగా తలచాడు. ఇదే విషయమై కొంత ఇచ్చట కొంత అచ్చట అను దేవుని మాటను బట్టి పరిశోధిస్తే యాకోబును గురించి....

**★ అతడు దేవునితో పోరాడెను అతడు <u>"దూతతో" పోరాడి జయమొందెను.</u>**

దూతతో పోరాడి జయమొందినట్లు దేవుడు వివరణ మరో చోట చదువగలం. అందును బట్టి బైబిలునందు ఏదో ఒకలైను చదివి అదియే సంపూర్ణమని తలచువారెవైనా తడబాటు పడెదరన్నది నిర్వివాదాంశం. ఎందుకనగా ఒక వచనానికి మరో వచనం వ్యతిరేకంగా కన్పించినట్లు అన్పిస్తుందే గాని బైబిల్లో అలా స్వవచనా విఘాతాలు ఎచ్చటను కానరావు. ఇది చాలా ప్రాముఖ్యమైన సంగతి.

***<u>లోకోక్తులు</u> :***

*❁ భూమి మీద మనిషంత గొప్పవాడు లేడు. మనిషి మెదడంత గొప్ప అవయవం మరొకటి లేదు*

*❁ సత్యం తెలియని వాడు అజ్ఞాని కావచ్చునేమో గాని తెలిసి నిరాకరించు వాడు నేరస్థుడుతో సమానం.*

# తెలుసుకుందాం!

## ★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును




❖ మెక్‌డొనాల్డ్ రెస్టారెంట్స్ ఒక్క రోజులో 4.3 లక్షల మంది కస్టమర్లకు సేవలందిస్తోంది.


❖ ఒక ఐడియా మీ జీవితాన్ని మార్చేస్తుందిప్పుడు. కాని కొన్నేళ్ల క్రితం ఒక గొప్ప ఐడియా అల్బర్ట్ పార్స్‌హౌస్ జీవితాన్ని మార్చలేకపోయింది. ఇంతకీ అల్బర్ట్‌కి వచ్చిన ఐడియా ఏంటో చెప్పలేదు కదా! అదే కోట్ హ్యాంగర్ తయారు చేయటం. పనిచేసుకునే సమయంలో కోటుకు ఏదో ఒకటి పట్టుకుని పనికి అంతరాయం కలిగిస్తుండేదట. దాన్ని అధిగమించేందుకు పుట్టిందే హ్యాంగర్ ఆలోచన. ఆ ఐడియాను కంపెనీవాళ్లు క్యాష్ చేసుకున్నారు. కానీ అల్బర్ట్‌కు ఒక్క పైసా కూడా ఇవ్వలేదట. అల్బర్ట్ ఐడియా పైవాడి జీవితాన్ని మార్చేసింది.

❖ మలేషియాలో చిన్నపిల్లలకు బీరుతో స్నానం చేయిస్తారు. అలా చేస్తే రోగాలు రావని వారి నమ్మకం


❖ బ్రిటీషర్లకు ఫ్రెంచ్‌వాళ్లంటే పడదు . కాని 'ఫ్రెంచ్‌ఫ్రై' అంటే మాత్రం చాలా ఇష్టం. బ్రిటన్‌లో పండే ఆలూ పంటలో సగం ఫ్రెంచ్ ఫ్రైకే వాడతారు.

❖ మైక్రోఫోన్‌ను కనుగొన్నది ఇమైల్ బెర్లినర్. 133 ఏళ్ల క్రితం అదిలేకపోతే ఈ వక్తలంతా ఏమైపోయేవారో!

❖ ఎడమచేతి వాటం ఉన్న స్త్రీలకు రెట్టింపు సంఖ్యలో ఎడమ చేతివాటం పురుషులు ఉన్నారు.



❖ ఫ్లోరిడాలో గుర్రాల దొంగతనం అత్యంత ప్రమాదకరం. ఎందుకంటే ఆ దొంగకు మరోమాట లేకుండా ఉరిశిక్ష విధిస్తారు. ఇతర దొంగతనాలకు అంత శిక్ష ఉండదు.




❖ టైటానిక్ సినిమా నిర్మించేందుకు 20 కోట్ల డాలర్లు ఖర్చయ్యాయి. అందులో 'టైటానిక్ షిప్'ను తయారు చేయడానికి 70 లక్షల డాలర్ల వ్యయం అయిందిట!

❖ సంవత్సరానికి పదిలక్షల గ్యాలన్ల లోషన్స్, క్రీమ్స్ కాస్మొటిక్స్ అమ్ముడవుతున్నాయి.

❖ ఇరవై నాలుగేళ్ల వయసులో మనుషులు ఎలాంటి ప్రవర్తన కలిగి ఉంటారో, కుక్కలు రెండేళ్ల వయస్సులోనే అలాంటి ప్రవర్తనను కలిగి ఉంటాయి. అంటే మనకు 24 ఏళ్ల వయస్సు ఎలాగో వాటికి రెండేళ్ల వయస్సు అలాంటిదన్నమాట.

❖ రోజుకి నాలుగు లక్షల మంది పుడితే లక్షా నలభై వేల మంది మరణిస్తున్నారుట. అందుకే జనాభా ఇంతగా పెరిగిపోతోంది.

❖ తీర్థంకరులు ఆహారం తీసుకునేటప్పుడు 'ఫోర్క్స్'ను ఉపయోగించటం అపచారం. చెంచాలు, కత్తులు చేతివేళ్లు ఉపయోగించవచ్చునట.

❖ గొర్రె నుంచి తీసిన కొవ్వును సబ్బులు, కొవ్వొత్తులు తయారు చేయటంలో ఉపయోగిస్తారు.

❖ పనామా కాలువ నిర్మించే సమయంలో ఇరవై వేల మందికి మలేరియా. ఎల్లో ఫీవర్ సోకి అందరూ చనిపోయారు.

❖ ప్రతిరోజూ పది కోట్ల మంది కొత్త ప్రేమికులు పుడతారట. ఎలా లెక్కేశారో?! ఆ ప్రేమికులుగా మారేవారి సంఖ్య కూడా లెక్కేస్తే బాగుండు.



❖ బీర్‌లో దాదాపుగా 20,000 బ్రాండులు ఉన్నాయి.



❖ అస్కార్ అవార్డులను 1930 నుండి అందజేస్తున్నారు.

❖ ఇతర ఫ్రూట్స్ కంటే టమాటో ప్రపంచ వ్యాప్తంగా అత్యంత ఆదరణ పొందుతోంది.

❖ పురుషుల్లో రోజుకు దాదాపు 40 వెంట్రుకలు, స్త్రీలకు 70 వెంట్రుకలు ఊడిపోతాయట.

★ నీతిమంతుల మార్గము యెహోవాకు తెలియును, దుష్టుల మార్గము నాశనమునకు నడుపును

RNI APTEL / 2006 / 17980

★ శ్రమపడువారిని వారికి కలిగిన శ్రమనుండి ఆయన విడిపించును



# హృదయపూర్వక కృతజ్ఞతలు

క్రైస్తవనాడు పేపరును అన్ని విధాలా అభిమానిస్తూ అందలి మా రచనలు నూతన సంగతులను తెల్పుతూ దేవునిలో ఎదిగేందుకు తమకు ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటున్నాయని అనేక విధాలా మాకు తెల్పుతున్న ప్రతివారికి మా హృదయపూర్వక కృతజ్ఞతావందనాలు

*-వై.కె.రాజు & వై. ఎల్. రవిరాజు*

నూతన నిర్ణయం!

## గ్రేటర్ క్రిస్టియన్ యునైటెడ్ రైట్స్ ఫోరం తరపున ఇకపై బ్రదర్ తాజుద్దీన్ మసీహా సేవా పరిచర్యలు!



విశాఖలో ప్రముఖ పాస్టర్ అనేక కాపర్లకు సహాయకులైన బ్రదర్ తాజుద్దీన్ మసీహా తన సేవలను ఇకపై బ్రదర్ గుండం నందు ఫౌండర్ & ప్రెసిడెంట్ గా గల గ్రేటర్ క్రిస్టియన్ యునైటెడ్ రైట్స్ ఫోరం తరపునే అందించాలన్న నిర్ణయానికి వచ్చానని చెప్పారు. తాను ప్రస్తుతం ఛైర్మన్ & అధ్యక్షులుగా ఉన్న ఫెలోషిప్పుల బాధ్యతలనుండి కూడా తప్పుకుంటూ వాటిని గ్రేటర్ క్రిస్టియన్ యునైటెడ్ రైట్స్ ఫోరంలో విలీనం చేస్తున్నాని తెలిపారు.


ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు కరుణామయుడా? కఠినాత్ముడా?

మావన కళ్యాణం కోసం యేసుక్రీస్తు ప్రాణాలర్పించాడని అందరికీ తెలుసు. కాని ఎవరు చంపారు, ఎందుకు చంపారు, అనే చరిత్ర చాలామందికి తెలియదు. ఆయన జీవించిన రోజుల్లో ఆదేశంలో గర్విష్టులైన ఒక వర్గం వారిని నిశితంగా విమర్శించాడు యేసు. వారి కులాలు-- పరిసయ్యులు, సద్దూకయ్యులు వగైరా. ప్రభుత్వము, ప్రజలు, దేవాలయాలు, మత సాంప్రదాయాలు, సామాజిక వ్యవస్థలు, సామాన్యుల అవస్థలు అన్నీ వారి గెప్పెట్లో ఉండేవి. వారిని ఎవరైనా ఎదిరించడానికి సాహసిస్తే వారు మసి.

వాళ్ళని యేసు తీవ్రంగా విమర్శించాడు. నిరసించాడు. నీచంగా తిట్టాడు. మారకపోతే మసైపోతారుసుమా అని హెచ్చరించాడు. సింహంలా గర్జించాడు. పెద్దపులిలా విరుచుకుపడ్డాడు. విన్నవాళ్ళంతా యేసు కరుణామయుడా కఠినాత్ముడా అనుకునే పరిస్థితి ఏర్పడింది.

"పరిసయ్యులారా! మీరు మోసగాళ్ళు. మీకు శిక్ష తప్పదు. మీరు పాత్రల్ని బైటవైపు కడుగుతారు గాని లోపల దురాశ, స్వార్థం పేరుకొని ఉన్నాయి. అంధులైన మీరు ఇతరులకు మార్గదర్శకులా? మొట్టమొదట చెంబుల్ని, పాత్రల్ని లోపలవైపు శుభ్రం చెయ్యండి. అప్పుడు వాటి బైటవైపు కూడా శుభ్రంగా ఉంటుంది.

పదవులున్నవారిని పదిమందిలో పరిహసించి నీతి ప్రబోధాలు చేస్తున్నాడని, ఒక పథకం ప్రకాసం సిలువపై చంపారు యేసును. ఆ పథకం, ఆ చరిత్రలోని విచిత్రాలు, యేసు బోధలు, వాటిపై వ్యాఖ్యలు విమర్శలూ ఉన్న పుస్తకం మా దగ్గర ఉంది. మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608,*
*సీతమ్మధార, విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!


## బ్రదర్ మస్కు జాన్సన్ ఆధ్వర్యంలో గెలాక్సీ జూనియర్ కళాశాల ప్రారంభం!





__హైదరాబాద్:__ బ్రదర్ మస్కు జాన్సన్ సేవల్లో భాగంగా జూనియర్ కళాశాలను ప్రారంభించారు. విశాఖలో ప్రముఖ పాస్టర్ అయిన రెవ. డా. ఎం. ఎ. పాల్ చేతుల మీదుగా తుక్కుగూడ, రంగారెడ్డి జిల్లాలో కళాశాల ప్రారంభించబడింది. ఈ కళాశాలలో ఎస్.సి., ఎస్.టి. విద్యార్థులకు ఉచితంగా విద్యనందించాలన్న సదాశయంతో బ్రదర్ మస్కు జాన్సన్ ఉన్నారు. ఇప్పటికే ఆయన అనేక మందికి కుల, మత బేధాలు లేకుండా తమ సంస్థ తరపున అనేక సహాయ సహకారాలందిస్తున్నారు. ఈ విషయం జంట నగర వాసుల్లో అనేకులకు విధితమే. రాబోవు రోజుల్లో సేవను మరింత విస్తరించేదుకు తగు ప్రణాళికలతో మున్ముందుకు వెళ్తున్నారు. బ్రదర్ మస్కు జాన్సన్ వై.యస్. జగన్‌కు మరియు అనేక మంది ప్రముఖులకు పరిచయస్థులని తెలుస్తుంది.


Nanajee
CELL : 9885606097
NEW 0866-6626649
COLOURS
DIGITAL SIGNS
Flex Banners Front light flex Back light flex Vinyl Publicity boards
Specialist in
Publicity Balloons Funny Costumer Inflatables
27-18-92, Ganesh Complex, 1st Floor, Congress Office Road, Near Hotel Nataraj Complex, Governorpet, Vijayawada- 520002. E-Mail : nanaji_ads@Yahoo.co.in


*__లోకోక్తి:__*
*చిరకాలం జీవించాలని అందరూ కోరుకుంటారు గాని ముసలి వాళ్లు అవ్వాలని మాత్రం ఎవరూ కోరుకోరు*
*-జోనాథాన్‌స్విఫ్ట్*


శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి!!

## మరనాత వేద పాఠశాల - విశాఖ

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య



దైవజనులు
శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు

'దైవసేవ-దేశసేవ తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'

'వారు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు? ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?' రోమా 10:14

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!!

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

**నిర్వహించు కోర్సు :** 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**అర్హతలు :-** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు

వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

**భోజనము, వసతి :** ఉచితం; **బోధనా భాష :** తెలుగు

స్త్రీలకు ప్రత్యేక వసతి

**ప్రత్యేకతలు**
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశీ, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

ఏప్రియల్ 12 నుండి మే 21 వరకు 6 వారముల పాటు వేసవి తరగతులు కూడా నిర్వహించబడును.



అప్లికేషన్ చేరవలసిన ఆఖరు తేది : 2010 జూన్ 10



వివరములకు :
రెవ. **శిరిపురపు సైలస్ ప్రకాష్** M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, ఎ.ఎస్.ఆర్. నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949277334, 0891 - 2793296, 2504847


★ భక్తిహీనుల ప్రాణమును ఆయన కాపాడును, ఆయన దీనులకు న్యాయము జరిగించును

*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*